TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 150 | ఆదివారం 24-05-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## ఉష్ణోగ్రతలు

| | కనిష్ఠ | గరిష్ఠ |
|---|---|---|
| Hyderabad | ~34 °C | ~42°C |
| Warangal | ~31 °C | ~42 °C |
| Karimnagar | ~32 °C | ~43 °C |
| Rangareddy | ~34 °C | ~41 °C |
| Khammam | ~34 °C | ~39 °C |
| Mahabubnagar | ~34 °C | ~41 °C |
| Nalgonda | ~32 °C | ~40 °C |
| Nizamabad | ~33 °C | ~39 °C |

## కోడిగుడ్ల ధరలు

హెూల్‌సేల్ నెక్ / రిటైల్-

**Hyderabad**

Per piece: ₹ 5.35

Per 100 pieces: ₹ 535

Per dozen: ₹ 64.2

**warangal**

Per piece: ₹ 5.37

Per 100 pieces: ₹ 537

Per dozen: ₹ 64.44

## సీఏలు పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదు:



హైదరాబాద్: చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగానూ ఎదగాలని ఆకాంక్షించారు. కృత్రిమ మేధను తమ వృత్తిలో భాగం చేసుకోవాలన్నారు.

మిగతాది 3లో

## పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: మంత్రి జూపల్లి




గచ్చిబౌలి: తెలంగాణను పర్యాటకుల గమ్యస్థానంగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. పర్యాటక రంగమంటే కేవలం వినోదం మాత్రమే కాదని.. దేశ, రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే అద్భుత శక్తి అని పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నితం)లో 'డెస్టినేషన్ తెలంగాణ – రోడ్ అహెడ్' పేరిట నిర్వహించిన ప్రత్యేక సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు."రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రైవేటు భాగస్వామ్యం అత్యంత కీలకం. పారిశ్రామికవేత్తలు కొత్త ఆవిష్కరణలు, సృజనాత్మక ప్రతిపాదనలతో ప్రభుత్వం వద్దకు రావాలి. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుంది.



# యాదగిరిగుట్టలో సీఎం పర్యటన

» వందకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

» రూ.43.80 కోట్లతో వేదపాఠశాలకు భూమిపూజ

**యాదగిరిగుట్ట,మే23 :**
యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ శ్రీలక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.43.80 కోట్లతో నిర్మించనున్న వేద పాఠశాలకు రేవంత్ శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి వేదపాఠశాలకు భూమిపూజ చేశారు. అనంతరం రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గం పై కప్పు నిర్మాణానికి, రూ.1.35 కోట్లతో నిర్మించనున్న రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి, రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఉదయం ప్రత్యేక హెలికాప్టర్లో యాదగిరిగుట్ట పెద్దగుట్టపైకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ అనురాగ్ జయంతి ఘన స్వాగతం పలికారు. సీఎంతో పాటు శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేంనరేందర్ రెడ్డి.. యాదాద్రికి చేరుకున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంప్రదాయ వేదపాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపది శ్రీశంకర విజయేంద్ర సర్వస్వతి స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. రూ.43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయ నగరి లేఅవుట్ వద్ద 15 ఎకరాల విస్తీర్ణంలో వేదపాఠశాల భవనం నిర్మించనున్నారు. వచ్చే రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించనున్నారు. అనంతరం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని సీఎం దర్శించుకున్నారు.

# హరీష్ రావువి పగటి కలలు

◆ అధికారంలోకి రావడం కల్ల

◆ ఫ్యూచటర్ సిటీపై బాధ్యాతారాహిత్య ప్రకటన

◆ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా బిఆర్ఎస్

◆ మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్,మే24 :**
ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయమని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా? వద్దా? ఆయన చెప్పాలన్నారు. 'ఇలా చేస్తే పెట్టుబడులు రావు. పక్క రాష్ట్రాలకు వెళ్తాయి. ఫ్యూచర్ సిటీలో కాలుష్యకారక పరిశ్రమలు ఉండవు. దాన్ని రద్దు చేస్తామనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు యత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటిరోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలే ప్రధాన అంశంగా ముందు కెళ్తున్నారని తెలిపారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలనుకుంటే అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ తెచ్చిన మెట్రోనే ముందుకు సాగిందని మంత్రి తెలిపారు. తాము ఎన్ని కిలోమీటర్లు తెచ్చామో అన్ని కిలోమీటర్లు మాత్రమే మెట్రో వచ్చిందని చెప్పారు. మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పెరిగిన జనాభాకి అనుగుణంగా మెట్రో విస్తరించకూడదా అని ప్రశ్నించారు.

3లో..



## సెంట్రింగ్ కార్మకుల సమ్మెకు మద్దతు

▪ వారి సమస్యలు పరిష్కరించాలన్న కవిత

**హైదరాబాద్,మే23 :**
సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. సెంట్రింగ్ కార్మికులకు తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.

3లో



## తెలంగాణ పాలిసెట్ ఫలితాలు వచ్చేశాయ్..

**హైదరాబాద్:**
తెలంగాణ డిప్లొమా ఇన్ ఇంజినీరింగ్ (పాలిటెక్నిక్) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్ 2026 ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం 82.94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బాలురు 79.92 శాతం, బాలికలు 86.38 శాతం ఉత్తీర్ణత సాధించారు. నామాల లోకేశ్ (వరంగల్) ఫస్ట్ ర్యాంక్ సాధించగా.. బోనోతు హేమనాథ్ (సూర్యాపేట) రెండో ర్యాంక్ సాధించాడు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి ఫలితాలను, ర్యాంక్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ లేదు..

» ఫ్యూచర్ సిటీకి తిరుగులేదు

» హరీష్ వ్యాఖ్యలపై పొంగులేటి కౌంటర్



3లో..

**హైదరాబాద్,మే23 :**
బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ లేదు.. ఫ్యూచర్ సిటీకి తిరుగులేదు' అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. లాగే మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా నుంచి ఫ్యూచర్ సిటీని ఆపేస్తామంటూ హరీశ్‌రావు ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పొంగులేటి పోస్టు పెట్టారు. బీఆర్ఎస్‌లో హరీశ్‌రావు ఫ్యూచర్ ఏంటో ఆయనకే తెలియదు అంటూ కౌంటర్ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ భూములపై అమెరికాలో ఎవరికైనా ఒప్పందాలు చేసుకున్నారా..? అంటూ నిలదీశారు.

# తెలంగాణ ఎండల తీవ్రతపై ప్రభుత్వం అలర్ట్

▪ వడదెబ్బకు 16 మంది మృతి చెందినట్లు గుర్తింపు

▪ మృతుల కుటుంబాలకు 4లక్షల చొప్పున పరిహారం

▪ పరిస్థితిపై అధికారులతో మంత్రి పొంగులేటీ సమీక్ష



**హైదరాబాద్,మే23 :**
రాష్ట్రవ్యాప్తంగా హీట్ వేవ్‌పై హై అలర్ట్ ప్రకటించినట్లు తెలంగాణ రెవెన్యూ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తీవ్ర ఉష్ణోగ్రతలపై మంత్రి పొంగులేటి సచివాలయంలో శనివారం అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. వడగాల్పులతో 7 జిల్లాల్లో 16 మంది మృతిచెందారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నష్టపరిహారం ఇస్తున్నామని స్పష్టం చేశారు. వచ్చే మూడు రోజులు మరింత తీవ్రంగా హీట్ వేవ్ ఉండనుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ప్రజల ప్రాణ రక్షణెళి తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని తెలిపారు.

మిగతాద్ది 3 లో

## దేశంలోనే తొలి ఏఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్ ..

### ఆవిష్కరించిన సీపీ సజ్జనార్




**హైదరాబాద్:**
దేశంలోనే తొలి ఏఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్ 'ఏఐ కాప్‌రైటర్' యాప్‌ను హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆవిష్కరించారు. దీని ద్వారా 10కిపైగా భాషల్లో ఫిర్యాదులు నమోదు చేసే అవకాశం ఉందన్నారు. చెప్పిన విషయాలను వెంటునే టెక్స్ట్‌గా మార్చి అనువదించవచ్చని చెప్పారు. ఫిర్యాదు వివరాలు ఆటోమేటిక్‌గా పీడీఎఫ్ రూపంలో సేవ్ అయ్యే సదుపాయం ఉందన్నారు. వలస కార్మికులు, పర్యాటకులు, మహిళలు, వృద్ధులకు పెద్ద ఊరట లభిస్తుందని చెప్పారు. భాష న్యాయానికి అడ్డంకి కాకూడదన్న లక్ష్యంతో ఏఐ వినియోగిస్తున్నట్టు తెలిపారు. తొలుత హైదరాబాద్ పరిధిలోని 80కి పైగా పోలీస్‌స్టేషన్లలో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఎఫ్ఐఆర్ ప్రక్రియను వేగంగా, కచ్చితత్వంతో పూర్తి చేసేందుకు ఈ యాప్ దోహదపడుతుందని సజ్జనార్ పేర్కొన్నారు. బ్లూక్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ సహకారంతో యాప్ రూపకల్పన చేసినట్టు చెప్పారు.

# ధాన్యం కొనుగోళ్లలో పూర్తి నిర్లక్ష్యం

» రైతుల అగచాట్లు పట్టని ప్రభుత్వం: వేముల




3లో..

**నిజామాబాద్,మే23 :**
పంట కొనుగోలులో దారుణంగా విఫలమైన ప్రభుత్వం అన్నదాతల ఆత్మహత్యలపై తప్పుడు లెక్కలు చెప్తున్నదని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి మండిపడ్డారు. ధాన్యం ఎక్కడా సక్రమంగా కొనగడం లేదన్నారు. నిజామాబాద్‌కు వస్తే రైతులు పడుతున్న అగచాట్లను చూపిస్తానని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో చనిపోయిన రైతులు పది మందిపైనే ఉన్నారని, కానీ ఒక్కరూ చనిపోలేదని మంత్రి అనడం సిగ్గుచేటని నిప్పులు చెరిగారు.

## పర్సంటేజీ అయితనే సినిమా ఆడుద్ది

▪ పెద్ది సినిమా నుంచే మొదలు పెడదాం

▪ రెంటల్ సిస్టమ్ కాలం చెల్లిన విధానం

▪ తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్




**హైదరాబాద్,మే24 :**
తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. పెద్ది సినిమా విడుదల చేయాలంటే తమకు పర్సెంటేజ్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. ఇకపై ఏ సినిమా అయినా పర్సంటేజ్ కావాలని తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ తేల్చి చెప్పింది. శనివారం తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ.. 'తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కమిటీతో రెండు, మూడు సార్లు చర్చలు జరిగాయి.

మిగతాద్ది 3 లో

## యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

» దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి ఉద్యోగాలు

» ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు

» 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



3లో

**హైదరాబాద్,మే24 :**
దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. యువత స్వయం సమృద్ధి సాధించి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు.

# ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన డాక్టర్ తుకారం రాథోడ్ డిఎంహెచ్ఓ

- విధులకు గైర్హాజరు అయిన డాక్టర్ సిబ్బందికి మెమో లు జారీ
- గడువు ముగిసిన మందుల నిల్వపై ఫార్మసిస్టు పై ఆగ్రహం,

ప్రజా దివాస్

పేషెంట్లకు స్టెరాయిడ్ ఇంజక్షన్లు ఇస్తున్న ఎం ఎల్ హెచ్ పి నర్సింగ్ ఆఫీసర్ కు మెమోలు జారీ,పాల్వంచ, :మండల పరిధిలోని ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా విధులకు గైర్హాజరు అయిన డాక్టర్ దేవేందర్, హెల్త్ సూపర్వైజర్ భీమ్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ బుచ్చయ్య కు మెమోలు జారీ చేశారు. అదేవిధంగా గడువు ముగిసిన మందులు నిల్వ ఉండడం పై ఫార్మసి ఆఫీసర్ రోజా రమణి కి మెమో జారీ చేశారు , రికార్డులు రిజిస్టర్లు సరిగా నిర్వహించక పోవడంతో విధులలో నిర్లక్ష్యం వహించిన నర్సింగ్ ఆఫీసర్ సంధ్యారాణి కి మెమో జారీ చేశారు, పి హెచ్ సి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి నెల మూడవ గురువారం శ్రమదానం సమిష్టి భోజనం కార్యక్రమం నిర్వహించుకోవాలని, తద్వారా పీహెచ్సీ పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగించుకొని శుభ్రపరచుకోవాలని సూచించారు,అనంతరం ఆయన హాస్పిటల్ లోని ప్రతి గదిని తనఖిలో భాగంగా ఫార్మసీ ,లేబరేటరీ, వార్డ్ లేబర్ రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు అత్యవసరమైన మందుల నిల్వలను బోర్డుపై కనిపించేలాగా వ్రాయించలని ఫార్మసిస్ట్ రోజా రమణికి ఆదేశించారు , అత్యవసరైన మందులు నిల్వలు, పాముకాటు తేలుకాటు కుక్క కాటు మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేసాను ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు, చిన్నపిల్లలకు వేసే వ్యాక్సిన్ నిల్వలపై అరా తీశారు కారేగట్టు గ్రామంలో నిర్వహిస్తున్న రొటీన్ ఇమ్యూనిజేషన్ ప్రక్రియను తనిఖీ చేసి గర్భిణులకు అందిస్తున్న సేవలపై వాకబు చేశారు, గర్భిణీలో రక్తహీనతను తగ్గించడానికి సమతుల ఆహారం తీసుకోవాలని క్రమం తప్పకుండా చిన్నచిన్న వ్యాయామం యోగ చేయడం ద్వారా సాధారణ కాన్పు అయ్యే అవకాశాలు మెరుగు పరుచుకోవాలని, గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్యాధికారి స్పెషలిస్ట్ డాక్టర్ చెకప్ చేయించు కోవాలని తెలియజేశారు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో ఏ ఏ వ్యాక్సిన్లు వేస్తున్నారో వ్యాక్సిన్ వేయడం వలన ఏ ఏ వ్యాధులు రాకుండా నివారించవచ్చు అనే విషయాలను పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలని ఆదేశించారు, ఎం ఎల్ హెచ్ పి లు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు






నిర్వహించాలని ప్రతిరోజు హెల్త్ వెల్నెస్ యాక్టివిటీస్ నిర్వహించాలని, గర్భిణీ లకు అందరికీ చిన్నచిన్న వ్యాయామాలు చేయించాలని తెలియజేశారు. అనంతరం ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న 108 వాహనంలో ఉన్న మందులు , ఆక్సిజన్ సిలిండర్ , బిపి ఆపరేటర్ , ఇతర పరికరాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్ ప్రోగ్రాం ఆఫీసర్, రాంప్రసాద్ హెచ్ ఈ ఓ, వినయ్ కుమార్ ఎం ఎల్ హెచ్ పి, సడాల దేవి హెచ్ వి , జ్యోతి, సంధ్యారాణి, రోజా రమణి, పాల్గొన్నారు.

# అచ్చంపేట నియోజకవర్గం లో భారీ వర్షం.... రెండు చోట్ల పిడుగుపాటు

- రెండు పాడి ఆవులు మృతి... కొబ్బరి చెట్లు దగ్ధం





ప్రజా దివాస్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో ఈరోజు మధ్యాహ్నం తర్వాత కురిసిన అకాల వర్షానికి రెండు చోట్ల పిడుగు పడడం జరిగింది. వివరాల్లోకి వెళితే అచ్చంపేట మండలం బుడ్డ తండా సమీపంలో పిడుగు పడడంతో రెండు పాడి ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి. జీవనాధారమైన పాడి పశువులు మృతి చెందడంతో బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించాలని రైతు కోరారు. అదేవిధంగా బల్మూర్ మండల కేంద్రంలో పక్క పక్కనే ఉన్న రెండు కొబ్బరి చెట్లపై పిడుగు పడి చెట్లు దగ్ధమయ్యాయి. రెండు చోట్ల పిడుగు పడడంతో నియోజకవర్గంలోని మండల ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. పంట పొలాలలో ఉన్నటువంటి రైతులు మరియు కూలీలు వర్షం పడే సమయంలో రక్షిత ప్రాంతాలలో ఉండాలని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# అచ్చంపేటలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం

- వర్షపాతం పట్ల హర్షం వ్యక్తం చేసిన రైతులు

ప్రజా దివాస్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా ఆకాశం మేగవృతమై ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఒకసారి గా వర్షం పడడంతో ఎండ తీవ్రతతో, వేడి గాలులు ఉక్కపోతలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగించినట్లు అయింది.



రోహిణి కార్తె ప్రారంభంలో పడిన వర్షపాతం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే పంటల సాగుకు భూములను సిద్ధం చేసుకోవడానికి ఈ వర్షపాతం ఎంతో ఉపయోగపడుతుందని రైతులు తెలిపారు. ఒక్కసారిగా పడిన వర్షంతో ప్రధాన రహదారులన్నీ జలమయం అయిపోయాయి. మార్కెట్లోకి తీసుకువచ్చిన ధాన్యం నీటిపాలు అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా వర్షం పడే సమయంలో పంట పొలాల్లో ఉన్నటువంటి మూగజీవాల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించారు. ఉరుములతో మెరుపులతో కూడిన వర్షం పడే సమయంలో రైతులు చెట్ల కింద కాకుండా రక్షిత ప్రాంతాలలో ఉండాలని తెలిపారు.

# అగ్నికి ఆహుతి అవుతున్న నల్లమల అడవులు.... రోడ్డు పక్కనే మంటలు

- మగ్గమంటున్న అడవులు.... అధికారుల నిర్లక్ష్యం

ప్రజా దివాస్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం నల్లమల్ల అడవి ప్రాంతంలో శనివారం రోజు దోమలపెంట రేంజ్ పరిధిలోని




జిలిగాయకుంట సమీపంలో శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కన భారీ ఎత్తున మంటలు చెలరేగాయి అలహాబాద్ దగ్గరలో ఈ ప్రమాదం సంబంధించి ఘట్టమైన అడవి భాగానికి వేగంగా విస్తరిస్తున్నాయి. అంత పెద్ద ఎత్తున అర్జున్ ప్రమాదం జరిగిన, గతమైన పొగలు కమ్ముకున్న కూడా అటవీశాఖ అధికారులు ఏమాత్రం పట్టనట్లుగా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. గతమైన నల్లమల్ల అడవి తగలబడి పోవడంతోఅడవిలోని అరుదైన వన్యప్రాణులు పక్షులు ప్రాణభయంతో చెల్లచెదురు అవుతున్నాయి. ఇప్పటికైనా అడవి అధికారులు, ఫైర్ వాచర్లు స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మద్దిమడుగు ఆలయ ప్రాంగణ అభివృద్ధికి రూ.18 కోట్లు మంజూరు

- ఉత్తర్వులు జారీ చేసిన రోడ్డు భవన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్

ప్రజా దివాస్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల్ల ప్రాంతం పదర మండలం మద్దిమడుగు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణ అభివృద్ధి పనులను చేపట్టే క్రమంలో అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారం వల్ల రోడ్డు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయం అభివృద్ధి పనులు చేపట్టడానికి 18 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నట్లుగా తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కృషి, పట్టుదల వలన శ్రీశ్రీశ్రీ మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్- ఎండిఆర్ స్కీం కింద ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాసరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో నల్లమల్ల ప్రాంతంలోని దేవాలయాల అభివృద్ధికి



ఎంతో కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు భక్తులు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బత్తిని శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా శంకరపట్నంలో కాంగ్రెస్ నేతల సందడి

ప్రజా దివాస్

శంకరపట్నం మండల కేంద్రంలో టీపీసీసీ మెంబర్, మాజీ జడ్పీటీసీ, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఆత్మీయుడైన శంకరపట్నం మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ జన్మదిన




వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మానకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ తరపున బత్తిని శ్రీనివాస్ గౌడ్‌కు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మానకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దవ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, బండి మల్లేశం, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కనకం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కంకర పరిచారు కానీ రోడ్డు వేయడం మరిచారు.... గ్రామస్తులు

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, స్థానికులు

ప్రజా దివాస్

నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం తిప్పాపూర్ తండా గ్రామంలోకి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామస్తులు తెలియజేశారు. తిప్పాపూర్ తండా నుంచి కాంసానిపల్లి తండాకి వెళ్లే దారిలో సంవత్సరం క్రితం కంకర పరిచిన కాంట్రాక్టర్ ఇంతవరకు బీటీ రోడ్డు వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కంకర తేలి వాహనదారులు మరియు స్థానికులు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నడుచుకుంటూ వెళ్లే వారికి కంకర వల్ల



ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. రాత్రి సమయంలో అయితే ప్రయాణం చేయడమే చాలా కష్టంగా ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీటీ రోడ్డు నిర్మాణ పనులు నత్త నడకలా సాగిస్తున్నారు తప్ప పూర్తి చేయడం లేదని మూడు గ్రామాలకు సంబంధించిన గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పై అధికారులు వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న బీటీ రోడ్డు పనులను పూర్తి చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలాగే ఉంటే రాత్రి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు.

# బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ లేదు..

రెండోవ పేజీ తరువాయి

కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఒక్క మెట్రోస్టేషన్ కూడా ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా కొత్త నగరాన్ని నిర్మిస్తోందని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబం ఫాంహౌస్‌లు కట్టుకుందని.. కానీ తాము రాష్ట్ర భవిష్యత్తు కోసం ఫ్యూచర్ సిటీ కడుతున్నామని ఉద్ఘాటించారు. మూసీప్రక్షాళన, లగచర్ల ఇండస్ట్రీస్‌కు బీఆర్ఎస్ నేతలు అడ్డుపడ్డారని ఆగ్రహించారు. యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నాలను కుట్రలతో అడ్డుకున్నారన్ని ÷ర్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశం గర్వించే విధంగా తాము ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు రాజకీయ భవిష్యత్తు ఖతం చేయాలని బీఆర్ఎస్ నేతలే చూస్తున్నారని సెటైర్లు గుప్పించారు.

## సెంట్రింగ్ కార్మకుల సమ్మెకు మద్దతు

రెండోవ పేజీ తరువాయి

శనివారం ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ గుత్తేదారుల అసోసియేషన్ మహాధర్నాకు కవిత మద్దతు ప్రకటించారు. ఈ ధర్నాకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జనసేన రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్ మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రెండు రోజుల్లో సెంట్రింగ్ కార్మికుల నాయకులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించాలని కవిత డిమాండ్ చేశారు. వారి సమస్యలు పరిష్కరించకపోతే రెండు రోజుల తర్వాత తానే స్వయంగా ధర్నాలో కూర్చుంటానని స్పష్టం చేశారు. సెంట్రింగ్ కార్మికుల డిమాండ్లు గొంతెమ్మ కోరికలు కావని.. న్యాయమైనవేనని చెప్పుకొచ్చారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని మాటిచ్చారు. రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే కచ్చితంగా విద్య, వైద్యం అందిస్తామని కవిత స్పష్టం చేశారు.

## ధాన్యం కొనుగోళ్లలో పూర్తి నిర్లక్ష్యం

రెండోవ పేజీ తరువాయి

'పంటలు కొనక పోవడంతో గగ్గోలు పెడుతూ రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు కూడా రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతులు ప్రాణాలు కోల్పోయినా నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్తున్నారని విరుచుకుపడ్డారు. అవసరమైతే ప్రభుత్వానికి రైతుల మరణాల వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. మండుటెండల్లో రైతులు పంటలు అమ్ము కొనేందుకు పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాల్లోవివరాలు సేకరించాకనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నానని స్పష్టంచేశారు. పంట కొనుగోలు సంక్షోభం, అన్నదాతలు ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులను తెలుసుకుని మాట్లాడాలన్నారు. పంట కొనుగోలు సంక్షోభంపై చర్చించాలని, చర్యలకు ఆదేశించాలని అన్నారు.

## తెలంగాణ ఎండల తీవ్రతపై ప్రభుత్వం అలర్ట్

రెండోవ పేజీ తరువాయి

వడగాల్పులతో ఒక్క ప్రాణం కూడా కోల్పోకూడదని చెప్పుకొచ్చారు. ఎండ తీవ్రతపై ప్రజలకు గంట గంటకు హెచ్చరికలు జారీ చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రజలు బయటకు రావొద్దని సూచించారు. వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ, భవన నిర్మాణ కార్మికులు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని నిర్దేశిరచారు. హీట్‌వేవ్‌పై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎండదెబ్బకు గురైన వ్యక్తులకు ఆయా ఆస్పత్రులు అత్యవసర చికిత్స అందించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇదిలావుంటే తెలంగాణలో భానుడి భగభగలు తీవ్రరూపం దాల్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండగా, 18కు పైగా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటాయి. పరిస్థితి తీవ్రంగా మారడంతో అధికారులు 18 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్ లోనూ ఉష్ణోగ్రతలు భారీగా పెరిగి 43 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. రాష్ట్రంలోని ఉత్తర, తూర్పు జిల్లాలు తీవ్ర వడగాలుల ప్రభావానికి గురవుతున్నాయి. వడదెబ్బ ప్రభావం ఆందోళనకరంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ కారణంగా 34 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నా సమయంలో బయటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

అధిక ఉష్ణోగ్రతల కారణంగా అలసటగా ఉంటుంది, గాలిలో తేమ ఎక్కువగా ఉండటం, వేడిగా ఉన్నప్పుడు ఎక్కువగా అలసిపోయినట్లు అనిపిస్తుంది. కండరాల నొప్పి ఉంటుంది. హీట్ ఇంజురీలో శరీర భాగాలు దెబ్బతినే అవకాశం ఉంది. కిడ్నీ, గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంది. హీట్ స్ట్రోక్ తీవ్రమైన సమస్య.. దీనిలో శరీర భాగాలు తీవ్రంగా దెబ్బతింటాయి. దీని కారణంగా మెదడు పనితీరు దెబ్బతింటుంది. స్ట్రోక్ సంభవించవచ్చు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఈ వడదెబ్బ నుంచి తప్పించుకోవాలంటే.. శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేట్‌గా ఉంచుకోవాలి. ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. మధ్యాహ్నం పూట బయటకు వెళ్లకపోవడం మంచిది. షుగర్, బీపీ పేషెంట్లు మెడికేషన్ సక్రమంగా తీసుకోవాలి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు బయట తిరగకపోవడమే మంచిది. అత్యవసర పరిస్థితిలో వెళ్లాల్సి వస్తే.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముదురు రంగు దుస్తులు కాకుండా తేలికపాటి లేత రంగు దుస్తులను ధరించాలి. ఆల్కాహాల్ శరీరంలోని నీటి శాతాన్ని తగ్గిస్తాయి. ఎండాకాలంలో మద్యానికి దూరంగా ఉండటం మంచిది. ఓఆర్ఎస్, కొబ్బరి నీళ్లు, ఉప్పు కలిపిన నిమ్మరసం లాంటివి శరీరం కోల్పోయిన లవణాలను తిరిగి భర్తీ చేస్తాయి. దోసకాయలు, పుచ్చకాయలు, దానిమ్మ, బత్తాయి లాంటి పండ్లు తీసుకోవాలి. వేసవిలో తేలికపాటి వ్యాయామాలు ఉదయం 8 గంటల్లోపే ముగించాలి. వడదెబ్బ లక్షణాలు కనిపించగానే చికిత్స అందించాలి. లేదంటే శరీరం పూర్తిగా నిర్జలీకరణం చెంది.. బీపీ, పల్స్ పడిపోయి కొన్నిసార్లు ప్రాణాలు పోవచ్చు.

## యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

రెండోవ పేజీ తరువాయి

2022లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. స్టార్టప్స్, యూనికార్న్ వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ. 12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువతకు కూడా ఏఐ, ఎఐ వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పిస్తున్నామని తెలిపారు.భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకున్నాయని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు, పీఎం-శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. 2014కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. మైనింగ్, బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు. మైనింగ్, ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచనలు చేశారు.

## వైఎస్ కుటుంబానిది రక్త చరిత్ర

# ఫ్యాక్షన్ రాజకీయాలు వారితోనే మొదలు

- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల కేశవ్

ఫ్యాక్షన్ రాజకీయాలకు బీజం వేసింది వైఎస్ కుటుంబం అయితే... జగన్ దాన్ని కొనసాగిస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పయ్యావులతీవ్రంగా విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందులలో వైఎస్ రాజారెడ్డి అకృత్యాలను వివరించారు. జగన్ అరాచక రాజకీయాలపై యువత ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జగన్ బాధితుడు కాదని.. నిందితుడంటూ వ్యాఖ్యానించారు. జగన్ బెంగళూరు నుంచి వచ్చినప్పుడల్లా కొత్త వాదన తెస్తారన్నారు. వివేకా హత్య కేసులో ఏం జరిగిందో నిక్కరు వేసుకున్న కుర్రాడు కూడా చెబుతాడని.. అలాంటి వాటిల్లో కూడా జగన్ అసత్యాలు చెబుతున్నారని అంటూ దుయ్యబట్టారు. వైఎస్ కుటుంబంతోనే రాజకీయాలు నేరమయ్యాయని.. రాజకీయాల్లోకి ఫ్యాక్షన్ తెచ్చారని మంత్రి మండిపడ్డారు. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీమలో ఫ్యాక్షనిజానికి అండగా నిలిచిందని ఆరోపించారు. నాటి ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో పార్నపల్లి అనే గ్రామంలో టీడీపీకి భారీ మెజార్టీ వచ్చిందని.. ఆ గ్రామానికి చెందిన టీడీపీ నేతల ఇళ్లకు డ్రిల్ చేసి డైనమేట్లు పెట్టి పేల్చారని.. ఇదీ రాజారెడ్డి చరిత్ర అని చెప్పుకొచ్చారు. ఓ ఇంటిని డైనమేట్లు పెట్టి పేల్చేసిన ఘటనను ఇప్పటికీ ఎవ్వరూ మరిచిపోలేదన్నారు. తన ప్రత్యర్థుల మీద దాడి చేయించి... అదే సందర్భంలో వేరే చోట ఉన్నట్టు సృష్టించుకోవడం అనేది వైఎస్ కుటుంబంతోనే మొదలైందని అన్నారు.

కడప జిల్లాలోని లింగాల మండలంలో ముగ్గురు టాప్ లీడర్లను భయపెట్టి లొంగదీసుకున్నారని పయ్యావుల ఆరోపించారు. ఇలాంటివి పదుల సంఖ్యలో పులివెందులలో జరిగాయన్నారు. రాజారెడ్డి నుంచి మొదలుకుని పులివెందులలో జరిగిన ఘటనలపై పుస్తకం వేస్తామన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక సీమలో ఫ్యాక్షన్ కంట్రోల్లోకి వచ్చిందన్నారు. వైఎస్ కుటుంబం మొదలు పెట్టిన ఫ్యాక్షన్ రాజకీయాలను కంట్రోల్ చేయడానికి 30 ఏళ్లు పట్టిందని తెలిపారు. రప్పా రప్పా అంటే వారితో ఫొటోలు దిగుతారని.. సొంత పార్టీ కార్యకర్త కారు కింద నలిగిపోయినా పట్టించుకోరని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ గొడ్డలి అంటే జగన్ మోహన్ రెడ్డి ఉలికిపాటుకు గురవుతున్నారన్నారు. గొడ్డలిపోటును గుండెపోటుగా చూపించగలరని దుయ్యబట్టారు. 'నిజాలను ప్రజలకు చెప్పాలి... అవగాహన కల్పించాలి. అందుకే గొడ్డలి పార్టీ సమాజానికి హానికరం... గొడ్డలి పార్టీ నెవ్వర్ ఎగైన్' అని స్పష్టం చేశారు. ఓ తరానికి ఉపాధి కల్పించేలా చంద్రబాబు అవకాశాలు సృష్టించారని పయ్యావుల కేశవ్ తెలిపారు. జగన్ ఉపాధి అవకాశాలను పోగొడుతున్నారని మండిపడ్డారు. 800 కంపెనీలను గ్రౌండ్ చేయబోతున్నామన్నారు. 'వ్యవస్థల మీద గొడ్డలి పోటు వేశావ్.. పోలవరం మీద గొడ్డలి వేటు వేశావ్.. పరిశ్రమల మీద గొడ్డలి వేటు వేశావ్.. అందుకే మీది గొడ్డలి పార్టీ. అచ్చెన్న అరెస్ట్ నుంచి చంద్రబాబు అరెస్ట్ వరకు భయం సృష్టించే ప్రయత్నం చేశారు. పొ÷-లకెయిన్లతో జగన్ విధ్వంసం చేస్తే... నిర్మాణానికి పొ÷-లకెయిన్లను వాడుతున్నాం. నేరం జగన్ నైజం.. నేరమయ రాజకీయాలను గతంలో వైఎస్ కుటుంబం మొదలు పెట్టింది.. దాన్ని జగన్ కొనసాగిస్తున్నారు. వివేకాను చంపిందెవరో సునీతమ్మ చెబుతోంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మృతి వెనుక రిలయన్స్ ఉందన్నారు. తిరిగి వారికే రాజ్యసభ పదవి ఇచ్చారు. వైఎస్ మరణం వెనుక జగన్ పాత్ర ఉందని బొత్స అన్నారు. దానికి సమాధానం చెప్పగలరా..? వైఎస్ఆర్‌ను ముద్దాయిగా చేసింది జగనే అని ఉండవల్లి అరుణ్ కుమార్ స్వయంగా చెప్పారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ముద్దాయిగా చేర్చిన పొన్నవోలుకు పదవి ఇచ్చి గౌరవించారు. పాదయాత్రలో అస్వస్థత గురైనప్పుడు విజయమ్మ వెళ్లారు కానీ... జగన్ వెళ్లలేదు. వైఎస్ మరణం వెనుక ముందుగా విచారించాల్సింది జగన్ మోహన్ రెడ్డినేనని లగడపాటి అన్నారని గుర్తు చేశారు. యువకులు తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని.. ఎవరి చరిత్ర ఏంటో.. యువకులు తెలుసుకోవాలని సూచించారు. ఉద్యోగాలు, ఉపాధి కోసం చంద్రబాబు పరిశ్రమలు తెస్తున్నారని... జగన్ పరిశ్రమలను తరిమేశారంటూ మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దేశంలో పెరుగుతున్న చిన్నారుల అదృశ్యం కేసులు

# చిన్నారుల అంతర్ధానంపై సుప్రీంకోర్టు ఆందోళన

- కిడ్నాప్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేయండి
- అన్ని రాష్ట్రాలకు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశం

దేశవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న చిన్నారుల అదృశ్యం కేసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం దేశంలో దాదాపు 47,000 మంది చిన్నారుల ఆచూకీ లభించకుండా పోయిందని, ప్రతి ఏటా ఈ బ్యాక్‌లాగ్ పెరుగుతుండటంపై తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చింది. ఈ వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడానికి, అంతర్రాష్ట్ర మానవ అక్రమ రవాణా ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. చిన్నారుల అదృశ్యం కేసులను కేవలం 'మిస్సింగ్' కేసులుగా కాకుండా, అంతర్రాష్ట్ర ముఠాల కిడ్నాప్ కోణంలోనే దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. పోలీసుల వద్ద ఉన్న క్రిమినల్ ట్రాకింగ్ డేటాబేస్, చైల్డ్ వెల్ఫేర్ అథారిటీల వద్ద ఉన్న 'విశాల్ వాసిల్య' డేటాబేస్ మధ్య సమన్వయం లేకపోవడాన్ని కోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఐదు కీలక ఆదేశాలను జారీ చేసింది. దేశంలోని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న చిన్నారుల డేటాబేస్‌లన్నింటినీ అనుసంధానం చేయాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖను కోర్టు ఆదేశించింది. దీనివల్ల పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు , జిల్లా బాలల రక్షణ విభాగాలు చైల్డ్ కేర్ హోమ్‌ల మధ్య సమాచారం రియల్ టైమ్‌లో షేర్ అవుతుంది. చాలా జిల్లాల్లో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలోని అన్ని ంఱ÷ుజలను తగిన అధికారాలు, మౌలిక సదుపాయాలతో 4 వారాల్లోగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏదైనా చైల్డ్ మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే.. అధికారులు ప్రాథమికంగా దానిని కిడ్నాప్ లేదా అపహరణగా భావించి దర్యాప్తు ప్రారంభించాలి. దీనివల్ల ప్రొసీజర్ ఆలస్యం కాకుండా దర్యాప్తులో సీరియస్‌నెస్ వస్తుందని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆ కేసులో హ్యూమన్ ట్రాఫికింగ్ అనుమానాలు ఉంటే.. నిబంధనల ప్రకారం 4 నెలలు వేచి చూడకుండా వెంటనే కేసును బదిలీ చేయాలని స్పష్టం చేసింది. రక్షించిన లేదా రికవరీ చేసిన చిన్నారులను సాధారణంగా 24 గంటల్లోగా వారి కుటుంబాలకు అప్పగించాలి. ఒకవేళ ఆ నిర్దిష్ట చైల్డ్ ట్రాఫికింగ్ లేదా దోపిడీ వెనుక కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నట్లు అనుమానం వస్తే తప్ప, మిగిలిన సమయాల్లో తక్షణమే తల్లిదండ్రుల వద్దకు చేర్చాలి. కుటుంబ సభ్యులపై అనుమానం ఉంటే ఆ బాధ్యతను చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు చూసుకోవాలి. రక్షించిన ప్రతి బిడ్డకు ఒకే గుర్తింపు ఉండేలా చూసుకోవడం, భవిష్యత్తులో వారి ఆచూకీని సులభంగా పర్యవేక్షించడం కోసం అవసరమైన అధికారిక రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్ పక్రియలను వేగవంతం చేయాలని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లను కోర్టు ఆదేశించింది. తద్వారా ఐడెంటిటీ డూప్లికేషన్‌ను నిరోధించవచ్చని పేర్కొంది. 2011 సెప్టెంబరులో చెన్నైలోని విరుగంబాక్కం పరిధిలో 'కవిత' అనే చిన్నారి అదృశ్యమైంది. స్థానిక పోలీసులు, సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేసినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు ఈ కేసును ఆచూకీ లభించనిది గా పేర్కొంటూ క్లోజర్ రిపోర్ట్ ఇచ్చారు. దీనిపై తండ్రి జి. గణేశిష్ దాఖలు చేసిన పిటిషన్‌ను 2025 మార్చిలో మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. చిన్నారి 2011 లో మిస్ అయింది కావున, 2013 లో వచ్చిన హోం శాఖ యాంటీ-ట్రాఫికింగ్ గైడ్‌లైన్స్ దీనికి వర్తించవని హైకోర్టు పేర్కొంది.

ఈ తీర్పును సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. 'చిన్నారి ఆచూకీ లభించనంత కాలం, చైల్డ్ ప్రొటెక్షన్ గైడ్‌లైన్స్, యాంటీ-ట్రాఫికింగ్ ప్రొటోకాల్స్ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించి, దేశవ్యాప్తంగా ఉన్న మిస్సింగ్ చిన్నారుల సమస్యపై ఈ సమగ్ర ఆదేశాలు జారీ చేసింది. ఇక, ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టుకు వాయిదా వేసింది. ఆ సమయంలోగా అన్ని రాష్ట్రాలు, అధికారులు దీనిపై నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

## పర్సంటేజీ అయితనే సినిమా ఆడుద్ది

రెండోవ పేజీ తరువాయి

హరిహర వీరమల్లు రిలీజ్ సమయంలో.. రెండు నెలల్లో మా సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. 'కానీ, సంవత్సరం గడిచిపోయింది. పెద్ది సినిమాకు మాకు పర్సంటేజ్ కావాల్సిందే. మమ్మల్ని నిర్మాతలు రెచ్చగొడుతున్నారు. మొదట మూడు వారాలు అన్నారు.. ఇప్పుడు ఆరు వారాలు అంటున్నారు. పర్సెంటేజ్ సిస్టమ్ అయితేనే సినిమాలు ఆడిస్తాము. 120 మంది థియేటర్స్ ఓనర్లు దీనస్థితిలో ఉన్నారు. పర్సంటేజ్ సిస్టంను కావాలనే నిర్మాతలు లేట్ చేస్తున్నారు. మాకు పర్సెంటేజ్ విధానం కావాల్సిందే. అది ఎంత ఇస్తారో చెప్పండి. 10,15 ఏళ్ల కింద థియేటర్స్‌కి మంచి రెవెన్యూ ఉండేది. ఇప్పుడు ఎగ్జిబిటర్స్‌కి రెవెన్యూ రావడం లేదు. కానీ, నిర్మాతలకు 14 రకాలుగా ఆదాయం వస్తోంది'..పర్సంటేజ్ విధానం కొత్త విషయం కాదు. అన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే ఉంది. కాబట్టి కూర్చుని పర్సంటేజ్‌ను తేల్చండి. అన్ని సినిమాల రిలీజ్ సాఫీగా జరుగుతుంది. మీటింగ్‌లో కూడా పర్సంటేజ్‌కు సైన్ చేస్తేనే పెద్ది రిలీజ్‌కు ఒప్పుకుంటామని చెప్పాము. సబ్ కమిటీలో మెంబర్స్‌గా ఉండి.. మాకు కావలసిన పర్సంటేజ్‌ను సాధించుకుంటాం. మెగాస్టార్ చిరంజీవి పిలిస్తే వెళతాం. పెద్దమనిషికి మా బాధలు చెప్పుకుంటాం. పర్సంటేజ్ సిస్టమే ఉండాలి. రెంటల్ మాట వద్దు' అని అన్నారు.

## పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: మంత్రి జూపల్లి

రెండోవ పేజీ తరువాయి

ప్రభుత్వ పరిధిలోని నిరర్థక ఆస్తులను పర్యాటక ప్రాజెక్టుల నిర్వహణకు దీర్ఘకాలిక లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.ఎంపిక చేసిన పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి త్వరలోనే 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్' ప్రకటనలు జారీ చేస్తాం. దీని ద్వారా ఎంపికయ్యే సంస్థలకు సంబంధించిన డిజైన్లు, ప్రాజెక్టుల వ్యయాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. పర్యాటక ప్రాంతాల్లో తాగునీరు, టాయిలెట్లు, వసతి గృహాల వంటి సమస్యలను అధిగమించేందుకు ప్రైవేటు వ్యక్తులు ముందుకు రావాలి" అని మంత్రి జూపల్లి పిలుపునిచ్చారు.

## జాతీయ రహదారిపై ఆర్టీసి బస్సు, కారు ఢీ

ముమ్మిడివరం మండలం అనాతవరం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. 216వ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు, కారు ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా.. మరో ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. రాజోలు నుంచి విశాఖపట్నానికి ఆర్టీసీ బస్సు వెళ్తోంది. కాకినాడ నుంచి మామిడికుదురుకు కారు ప్రయాణిస్తోంది. రెండు వాహనాలు అనాతవరం దగ్గరికి రాగానే ప్రమాదవశాత్తూ ఢీకొన్నాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి.

## హరీష్ రావువి పగటి కలలు

రెండోవ పేజీ తరువాయి

అధికారంలోకి వస్తామని మాజీ మంత్రి హరీశ్ రావు పగటి కలలు కంటున్నారని విమర్శించారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. అయినా ఆ పార్టీ నేతల బుద్ధి మారడం లేదని వ్యాఖ్యానించారు. నగరాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇతర నగరాల అభివృద్ధిపై అధ్యయనం చేశామన్నారు. రాబోయే తరాలకు ఉపయోగపడే కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. ఓటమితో ఎదురైన నిరాశ నుంచి ఇప్పటికీ బయటకి రాలేకపోతున్నారన్నారు. బుల్లెట్ ట్రైన్ తెస్తామంటే.. ఎందుకని బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా అని అన్నారు. స్వార్థ రాజకీయాలే తమకి ముఖ్యమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు విరుచుకుపట్టారు.

## సీఏలు పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదు:

రెండోవ పేజీ తరువాయి

గచ్చిబౌలిలో 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా' స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర అత్యంత కీలకమని.. ట్యాక్స్‌లు, జీఎస్టీ, వ్యాపారాల విస్తరణలో వారి అవసరం చాలా ఉందన్నారు. సీఏలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన సత్కరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాలను, కష్టాన్ని ఎప్పటికీ మరువకూడదని.. వారిని ఎల్లప్పుడూ గౌరవించాలని సూచించారు.

# మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వన మహోత్సవంపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష



రాజన్న సిరిసిల్ల, మే -23 ప్రజా దివాస్

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో వివిధ శాఖల ఆద్వర్యంలో మొక్కలు నాటే లక్ష్యంపై జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, పలు శాఖలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టబోయే పర్యావరణ వారం గురించి అడిగి తెలుసుకున్నారు.జూన్ 1వ తేదీ నుంచి ప్లాంటేషన్ చేయడానికి సిద్ధంగా ఉండాలని, స్థలాల గుర్తింపు చేసి ఉంచాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలని, మియావాకి ప్లాంటేషన్ పై దృష్టి సారించాలని ఆదేశించారు. స్థలాల గుర్తించి.. ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు జిల్లాలోని వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు పక్కా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. గతంలో నాటిన మొక్కలు ఎండిపోయిన, పెరగకపోయిన వాటి స్థానంలో ఇప్పుడు వన మహోత్సవంలో భాగంగా నాటాలని పిలుపు నిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన మొక్కల లక్ష్యాలు ఇలా ఉన్నాయి. గ్రామీణ అభివృద్ధి శాఖకు 5,70,000, సిరిసిల్ల మున్సిపాలిటీకి 1,00,000, అటవీ శాఖకు 75,000, వేములవాడ మున్సిపాలిటీకి 50,000, వ్యవసాయ శాఖకు 25,000, ఎక్సైజ్ శాఖకు 20,000 ఉద్యానవన, నీటి పారుదల శాఖ 15,000 వేల చొప్పున, విద్యా శాఖ కు 10,000, పోలీస్ శాఖ, ఆర్ అండ్ బీ శాఖకు 4,000 చొప్పున, వైద్య ఆరోగ్య శాఖకు 2,000, పరిశ్రమల శాఖకు 1,000, మైనింగ్ శాఖకు 200.. మొత్తం 8,91,200 గా లక్ష్యాన్ని నిర్ణయించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీఈవో జగన్ మోహన్ రెడ్డి, డీపీఓ షర్ఫుద్దీన్, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ రజిత, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇల్లులే లక్ష్యంగా రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్.

- 17.5 గ్రాముల బంగారు ఆభరణాలు,14.5 తులాల వెండి ఆభరణాలు,మూడు ద్విచక్ర వాహనాలు,ఒక ఆటో,రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం.
-మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డివిస్పీ నాగేంద్రచారి.
- రాజన్న సిరిసిల్ల జిల్లా మే 23 ప్రజా దివాస్





నిందితుల వివరాలు:

1.ఆడెపు రవి o/శ్రీ శ్రీనివాస్, 25 సం లు, తీ/శీ దీ్.నగర్ సిరిసిల్ల. 2.సామల్ల బాలకిషన్ o/శ్రీ దేవయ్య, 26 సం లు, తీ/శీ నిమ్మపల్లి గ్రామం, కోనరావుపేట మండలం.ప్రస్తుతం సుభాష్ నగర్ వేములవాడ. 3.బోదాసు గోపి o/శ్రీ రాములు,19 సం లు, తీ/శీ చింతల్ టాన గ్రామం, వేములవాడ అర్బన్ మండలం. 4. వేముల సాయి చరణ్ రెడ్డి o/శీ లక్ష్మ రెడ్డి, 19 సం లు, తీ/శీ విద్యనగర్ సిరిసిల్ల. 5. గాజులవేణి అరుణ్ కుమార్ o/శీ వెంకటేశం, 23 సం లు, తీ/శీ కొలనూర్ గ్రామం, కోనరావుపేట మండలం. 6. మూల అభిలాష్ o/శీ లక్ష్మన్, 19 సం లు, తీ/శీ వేల్జిపూర్ గ్రామం ఇల్లంతకుంట మండలం, ప్రస్తుతం విద్యనగర్ సిరిసిల్ల. 7. శీలం సంతోష్ రెడ్డి o/శీ లింగారెడ్డి, 41 సం లు, తీ/శీ అనుపురం వేములవాడ. 8. కస్తూరి సాయితేజ o/శీ కిషన్, 24 సం లు, తీ/శీ నార్మల గ్రామం, గంభిరావుపేట మండలం ప్రస్తుతం మొర్రైపల్లీ గ్రామం ముస్తాబాద్ మండలం.సిరిసిల్ల బి. వై నగర్ కి చెందిన అడెపు రవి అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని పగలు సమయాల్లో పట్టణంలో రెక్కీ చేసి తన స్నేహితులు సామల్ల బాలకిషన్, బోదాసు గోపి, వేముల సాయి చరణ్ రెడ్డి, గాజులవేణి అరుణ్ కుమార్, మూల అభిలాష్ లతో ఒక ముఠాగా ఏర్పడి రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.అడెపు రవి గతంలో 18 దొంగతనం కేసులలో జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాక మళ్లీ నేరాలకు పాల్పడలని నిర్ణయించుకుని,దొంగతనాలు చేస్తు బంగారు,వెండి ఆభరణాలను అమ్మితే వచ్చిన డబ్బులతో జల్సాలు చేయాలని నిర్ణయించుకున్నారు.అందులో భాగంగా తేది 26-04-2026 నుండి 21-05-2026 వరకు సిరిసిల్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు ఇండ్లలో రాత్రి సమయంలో తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడ్డారని,ఇంటి యజమానుల ఫిర్యాదు మేరకు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా,తేది 23-05-2026 రోజున ఉదయం నిందుతులు ఏదైనా పెద్ద దొంగతనం చేద్దామని అనుకోని ఆటోలో సిరిసిల్ల కు వస్తుండగా నమ్మదగిన సమాచారంతో సిరిసిల్లలోని ఎల్లమ్మ సర్కిల్ వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.అదుపులోకి తీసుకున్న నిందుతులను విచారించగా దొంగతనం చేసిన బంగారు ఆభరణాలు ముస్తాబాద్ లోని కస్తూరి సాయితేజ కి, కొన్ని బంగారు మరియు వెండి ఆభరణాలు వేములవాడలోని శీలం సంతోష్ రెడ్డి కి అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసినామని చెప్పగా వారి వద్ద నుండి బంగారు వెండి ఆభరణాలు,మోటార్ సైకిళ్ళు,ఆటో స్వాదిన పరుచుకొని ఈరోజు రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ గారు తెలిపారు.నిందుతులను పట్టుకోవడంలో కృషి చేసిన పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది పుల్కమ్ శ్రీనివాస్, శ్రీకాంత్ , మారుతి, రవి , నాంపెల్లి శ్రీనివాస్, నాగరాజు లను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా మే 23 ప్రజా దివాస్

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కరీంనగర్‌లో గతంలో నిర్వహించిన జాబ్ మేళాల్లో ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లా అభ్యర్థులకు విప్ ఆది శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజల సమస్యల పరిష్కారానికి 99 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నారని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని చెప్పారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం జాబ్ మేళాలను నిర్వహిస్తోందని, ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 70 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో గ్రూప్-1, ఉపాధ్యాయ నియామకాలు సహా పలు ఉద్యోగ నియామక ప్రక్రియలు చేపట్టామని మరిన్ని ఉద్యోగ నియామకాలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. యువత స్వయం ఉపాధి దిశగా



అడుగులు వేయాలని వారి కోసం సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తున్నామని, పరిశ్రమలు స్థాపించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు అందిస్తున్నామని, యువతి యువకులు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# వార్డుల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం.. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో పట్టణ ప్రగతి
- 15వ వార్డులో నూతన డ్రైనేజీ నిర్మాణానికి కొలతలు

వేములవాడ/ప్రజాదివాస్ మే 23





వేములవాడ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇందుకు ప్రజల భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. శనివారం పట్టణంలోని 15వ వార్డు పరిధిలో గల లాలపల్లి ప్రాంతంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన మురుగుకాల్వ (డ్రైనేజీ) పనులకు మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి కొలతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ పుల్కం రాజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక సహకారంతో వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకుంటున్నామని వివరించారు. పట్టణంలో ప్రధానంగా వేధిస్తున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇందులో భాగంగా తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, పారిశుద్ధ్య పనులను అత్యంత త్వరితగతిన పూర్తి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో లాలపల్లి పరిధిలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా శాశ్వత ప్రాతిపదికన ఈ నూతన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎక్కడా నాణ్యత లోపించకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ సుందరీకరణ, మౌలిక వసతుల కల్పనలో వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి పనుల నిర్వహణను విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ అనన్య, టివో అన్వేష్, సిబ్బంది పాల్గొన్నారు. వార్డు సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో తప్పిన అగ్ని ప్రమాదం...



వేములవాడ అర్బన్ మండలం /ప్రజాదివాస్ మే 23

వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలోని రైతుల పొలాల్లో శనివారం అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. పొలాల్లోని గడ్డి, వ్యర్థాలకు నిప్పు అంటుకోవడంతో మంటలు వేగంగా విస్తరించాయి. గమనించిన స్థానికులు వెంటనే గ్రామ సర్పంచ్ ముత్త సంజన, మహేష్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సర్పంచ్ సంజన మహేష్ వెంటనే స్పందించి అగ్నిమాపక శాఖ, పోలీసులకు సమాచారం ఇచ్చారు. అదే సమయంలో గ్రామ యువకులను సమీకరించుకుని సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అధికారులు వచ్చేలోపే స్థానిక యువకులతో కలిసి మంటలు పక్క పొలాలకు వ్యాపించకుండా సర్పంచ్ అప్రమత్తంగా వ్యవహరించారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు చేరుకోవడంతో అందరూ కలిసి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పిందని రైతులు ఊపిరి పీల్చుకున్నారు అప్రమత్తంగా ఉండాలి: సర్పంచ్ సంజన..ఈ సందర్భంగా సర్పంచ్ సంజన మహేష్ మాట్లాడుతూ.. రైతులు, ప్రజలు పొలాల వద్ద అగ్నిప్రమాదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాద సమయంలో వెంటనే స్పందించి సహకరించిన అగ్నిమాపక, పోలీస్ సిబ్బందికి, అలాగే సమర్థవంతంగా పనిచేసిన గ్రామ యువతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవాడ బైపాస్ రోడ్డు డివైడర్ల ఎత్తు పెంచాలి.. సీపీఐ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు డిమాండ్

**బైపాస్ రోడ్లపై తరుచు ప్రమాదాలు.. తక్షణమే సూచిక బోర్డులు, డ్రైనేజీలపై బిళ్ళలు ఏర్పాటు చేయాలి**

వేములవాడ / ప్రజాదివాస్ మే 23



వేములవాడలో సీపీఐ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు మాట్లాడుతూ పట్టణంలోని ఫస్ట్, సెకండ్ బైపాస్ రోడ్లలో నిర్మించిన డివైడర్లు తగినంత ఎత్తుగా లేకపోవడం వల్లే ఇక్కడ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదకరమైన పరిస్థితిపై గతంలోనే తాము అనేక సార్లు ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారి నుంచి ఎలాంటి స్పందన కరువైందని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ప్రమాదాలు జరగకుండా డివైడర్ల ఎత్తును పెంచాలని, వాహనదారుల హెచ్చరిక కోసం సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.దక్షిణ కాశీగా విలసిల్లుతున్న వేములవాడ రాజన్న క్షేత్రానికి ప్రతి ఏటా దేశం నలుమూలల నుండి కోట్లాది మంది భక్తులు వస్తున్నారని, అయితే దానికి తగ్గట్టుగా మౌలిక సౌకర్యాల కల్పన మాత్రం జరగడం లేదని విమర్శించారు. అలాగే పట్టణంలోని రోడ్ల పక్కన ఉన్న డ్రైనేజీలపై తక్షణమే సిమెంట్ బిళ్ళలు (స్లాబ్ కవర్లు) ఏర్పాటు చేసి ప్రజల రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వేములవాడ రూరల్ మండల కార్యదర్శి శ్రీరాములు, నాయకులు పెంట మల్లేశం, నరేష్, గాజుల రమేష్, శేఖర్, నర్సయ్య, సామల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి మండలంలో కల్వర్టును ఢీకొట్టిన బైక్: ఒకరికి తీవ్ర గాయాలు

చందుర్తి మండలం/ప్రజాదివాస్ మే 23



చందుర్తి మండలంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఆవునూరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ద్విచక్ర వాహనంపై అసిరెడ్డిపల్లి నుండి వేములవాడ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో చందుర్తి మండలం మూడపల్లి సమీపంలోని పోచమ్మ గుడి వద్దకు చేరుకోగానే బైక్ అదుపుతప్పి, రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు 108 అత్యవసర వాహన సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది క్షతగాత్రుడికి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బాధితుడిని వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ పరిశీలన



తంగళ్లపల్లి/ఎల్లారెడ్డిపేట, మే 23 ప్రజా దివాస్

తంగళ్లపల్లి మండలం పాపాయిపల్లి, లక్ష్మీపూర్, చింతలఠాణా, చీర్లవంచ, గోపాల్ రావుపల్లి అలాగే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు.. ఎంత తరలించారు.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేయాలని సూచించారు. వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.ధాన్యం లోడింగ్, మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. పరిశీలనలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, తహసీల్దార్ సుజాత, ఏపీఎం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**- ప్రజా ప్రభుత్వ లక్ష్యాలపై క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు**
**- సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపు**

రాజన్న సిరిసిల్ల, మే -23 ప్రజా దివాస్



ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, సమన్వయంతో ఈ మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలపై మహిళా, శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, మెప్మా శాఖల అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా వారోత్సవాల సందర్భంగా రోజూ వారీగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మే 25 వ తేదీన పోషకాహార మిషన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహార వంటకాల ప్రదర్శన ఏర్పాటు చేసి, సే నో టూ జంక్ ఫుడ్ పై అవగాహన, వంటల పోటీలతో పాటు గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డులలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. మే 26 వ తేదీన బాల్య వివాహాల నిర్మూలన తెలంగాణ లక్ష్యంగా బాల్య వివాహం -- బతుకు ఆగం పేరుతో బాల్య వివాహాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పోస్టర్లు, పాంప్లెట్లు, గోడలపై చిత్రలేఖనం, తదితర ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే గ్రామాలను గుర్తించి, మత పెద్దలు, కల్యాణ మండపాల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి,1098, 181 సేవలపై విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులకు సూచించారు.అలాగే నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారికి పాస్ బుక్ లు అందజేసి, సన్మానం చేయాలని ఆదేశించారు. మే 27 వ తేదీన మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు, షీ టీమ్స్ సమన్వయం, కార్యాలయాల్లో ౖాూాఎ నిబంధనల అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులకు లోన్ మేళా నిర్వహించాలని అన్నారు.మే 29 వ తేదీన జిల్లాలో నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, వీఓ భవనాలు, మెప్మా ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో క్యాంటీన్ ప్రారంభించాలని సూచించారు.ఈ నెల 30వ తారీఖున అమ్మ మాట అంగన్వాడి బాట పేరుతో అంగన్వాడి బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలకు పంపించడానికి విద్యారంభ్ సర్టిఫికెట్లు అందజేయాలని అలాగే సూచించారు. అలాగే కొత్తగా అంగన్వాడీ కేంద్రాలకు కొత్త పిల్లల్ని చేర్చుకోవడం, పిల్లల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే జిల్లా స్థాయిలో జిల్లా సమాఖ్య సమావేశం నిర్వహించాలని ఆదేశించారు.సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ పాల్గొన్నారు.

# యువత అవకాశాలను అందిపుచ్చుకుని సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**- ఉపాధి పొందడం నుండి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి**
**- మన జిల్లాలో ఉన్న =ాజు×, ాుజ, ×ు×, ు×ణజూ, ాూఖ సేవలను వినియోగించుకోవాలి**
**- యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా జాబ్ మేళా**
**- హాజరైన కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె**

రాజన్న సిరిసిల్ల, మే -23 ప్రజా దివాస్



జిల్లాలోని యువత అవకాశాలను అందిపుచ్చుకుని స్వయం సమృద్ధితో ముందుకు సాగాలని, తమలోని ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసి ఉద్యోగాలు పొందే స్థాయి నుండి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా ఉద్యోగ సాధన అనే అంశంతో జిల్లా కేంద్రంలోని కె కన్వెన్షన్ లో శనివారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత కేవలం విద్యార్హతలతోనే కాకుండా నైపుణ్యాలతో కూడిన సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ శాఖలు, శిక్షణ సంస్థలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే యువత భవిష్యత్తు మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమాలు ఉమ్మడి జిల్లాలో నిర్వహించడం జరిగిందని, యువతకు ఉపాధి కల్పించడం కోసం మన జిల్లాలో కూడా జాబ్ మేళా నిర్వహించడానికి యంత్రాంగం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వం యువత కోసం అనేక ఉపాధి, స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తోందని, వాటి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలను యువత ఉపయోగించుకోవాలని అన్నారు. జిల్లాలో యువత అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన =ాజు×, ాుజ, ×ు×, ు×ణజూ, ాూఖ వంటి సంస్థలు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా స్వయం ఉపాధి, సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, డిజిటల్ పరిజ్ఞానం వంటి అంశాలలో శిక్షణ పొందడం ద్వారా యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ఎస్పీ మహేష్ బి గితె మాట్లాడుతూ.. యువత జీవితంలో క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల ఎంతో ముఖ్యమన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి పనిచేస్తే విజయాన్ని తప్పకుండా సాధించవచ్చని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న ప్రస్తుత కాలంలో యువత తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.జాబ్ మేళాలో 25 వివిధ ప్రైవేట్ కంపెనీలు, శిక్షణ సంస్థల ప్రతినిధులు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఇంటర్వ్యూ లలో పలు కంపెనీల్లో ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం హనుమంతు, సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, యువజన, క్రీడా శాఖ అధికారి రాందాస్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మైనారిటీ శాఖ అధికారి భారతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, తహసీల్దార్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొలనూరులో ఘోర అగ్ని ప్రమాదం..

**- బూడిదైన ఈత, తాటివనం...**

కోనరావుపేట మండలం / ప్రజాదివాస్ మే 23

కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామ శివారులో గౌడ సంఘానికి చెందిన ఈత, తాటివనం అకస్మాత్తుగా మంటల్లో చిక్కుకుంది. క్షణాల వ్యవధిలోనే మంటలు వనమంతటా వ్యాపించడంతో తాటి, ఈత చెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదం స్థానిక గౌడ కులస్తులను కోలుకోలేని దెబ్బతీసింది. సుమారు 60 కుటుంబాలు ఈ వనంపైనే ఆధారపడి కల్లు గీస్తూ, తమ జీవనాన్ని సాగిస్తున్నాయి. చేతికొచ్చిన వనం కళ్ల ముందే బూడిదైపోవడంతో గీత కార్మికులు కన్నీరుమున్నీరవుతున్నారు. మా పొట్ట కొట్టిన ఈ ప్రమాదం మమ్మల్ని రోడ్డున పడేసింది అంటూ బాధితులు తీవ్ర ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సర్వస్వం కోల్పోయిన తమ కుటుంబాలను ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని గౌడ సంఘం నాయకులు, బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

TGTEL/25/A0827
ప్రజా దివాన్
తెలుగు దినపత్రిక
ఆదివారం 24-05-2026

# కొనుగోలు కేంద్రాలకు వాహనాల సంఖ్యను పెంచాలి

**- లోడింగ్, అన్ లోడింగ్ మరింత వేగంగా చేయాలి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**



రాజన్న సిరిసిల్ల, మే-23 ప్రజా దివాస్
జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరం ఉన్న చోట వాహనాల సంఖ్యను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాల తరలింపునకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చేలా చూడాలని జిల్లా రవాణా శాఖ అధికారి ని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్, అపరెల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, హమాలీల సంఖ్య పెంచాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, సేవలు అందించాలని ఆదేశించారు. ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏ యం సి చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి

ప్రజా దివాస్



ఆందోల్ నియోజకవర్గం వట్పల్లి మండలం మరవెల్లి గ్రామంలో నూతనంగా జొన్నల కొనుగోలు కేంద్రం మంజూరు అయినందున , నేడు ఫంక్షన్ హాల్ మర్వెళ్ళి లో శ్రీ మతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి మరియు ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. దళారులు ఇచ్చే తక్కువ ధరకు మోసపోకుండా ప్రభుత్వ మద్దతు ధర రూ. 3699/- కు అమ్మి లాభం పొందాలని సూచించారు. ఎకరానికి 10 క్విం. మాత్రమే అమ్మవచ్చును. బయోమెట్రిక్ ధ్రువీకరణ తప్పనిసరి అయినందున రైతు నేరుగా కేంద్రానికి రావలిసి ఉంటుందని చెప్పారు. రైతులు నిర్వాహకులకు సహకరించి కేంద్రానికి మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేషారెడ్డి, ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు, యూత్ అధ్యక్షులు వెంకట్ పాటిల్, శివచరణ్ మాజీ సర్పంచ్, డైరెక్టర్లు, సర్పంచులు, మాజీ ఎంపీ. టి. సి లు , ప్రశాంత్ పాటిల్, కాంగ్రెస్ నాయకులు, యూత్, రైతు సోదరులు, డి. సి యం ఎస్ నిర్వాహకులు వంశీ గారు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి..

**- రైతాంగం పక్షాన సీపీఎం పార్టీ డిమాండ్**
**- బోయినపల్లి మండలం విలాసాగర్ చెరువును పరిశీలించిన సీపీఎం బృందం**

బోయినపల్లి మండలం/ప్రజాదివాస్ మే 23
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల పరిధిలోని చెరువుల మట్టి అక్రమార్కుల పాలు కాకుండా కాపాడాలని, ఆ విలువైన రాగడి మట్టిని స్థానిక రైతుల పొలాలకు తరలించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. శనివారం మండల పరిధిలోని విలాసాగర్ పెద్ద చెరువుతో పాటు, వరదవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అనుబంధ గ్రామమైన (హామ్లెట్) దుబ్బపల్లి చిట్కు చెరువును సీపీఎం నాయకత్వ బృందం క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించింది. ఈ సందర్భంగా సీపీఎం బోయినపల్లి మండల కన్వీనర్ గురజాల శ్రీధర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామాంచ అశోక్ మాట్లాడుతూ.. చెరువుల్లోని రాగడి మట్టి రైతులకు ఒక రకంగా 'బంగారం' లాంటిదని, అలాంటి మట్టిని ప్రభుత్వమే స్వయంగా దగ్గరుండి రైతుల పొలాలకు పోసుకునేలా వెసులుబాటు కల్పించాలని కోరారు. కానీ, ప్రస్తుతం ఇక్కడ పరిస్థితి దానికి భిన్నంగా ఉందన్నారు. ఇటుక బట్టీల యాజమాన్యాలు, కొందరు కాంట్రాక్టర్లు పర్మిషన్ల పేరుతో చెరువుల్లోని మట్టిని తరలిస్తూ కనీస సమయపాలన పాటించడం లేదని వారు ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేవలం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే మట్టి తరలింపునకు అనుమతి ఉందనే విషయాన్ని సదరు కాంట్రాక్టర్లు పూర్తిగా గాలికి వదిలేశారని మండిపడ్డారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇష్టానుసారంగా చెరువుల నుంచి మట్టిని తోడేస్తూ రూల్స్ అతిక్రమిస్తున్నారని ఆరోపించారు. అధికారికంగా అనుమతి పొందిన వాహనాల్లో కాకుండా, ఎలాంటి పర్మిషన్లు లేని లారీలను కూడా రంగంలోకి దించి అక్రమంగా మట్టి లోడింగ్ చేస్తున్నారని సీపీఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలను బేఖాతరు చేస్తూ చెరువుల సంపదను దోచుకుంటున్న మట్టి కాంట్రాక్టర్‌పై, అలాగే రూల్స్ ఉల్లంఘిస్తున్న లారీ





యజమానులపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.రైతాంగ ప్రయోజనాలను కాపాడటం కోసం, చెరువుల మట్టి దోపిడీని అరికట్టేంత వరకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం బోయినపల్లి మండల కన్వీనర్ గురజాల శ్రీధర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామాంచ అశోక్, స్థానిక రైతులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంగూరు మండలం కిష్టం పల్లి వద్ద భారీ రోడ్డు ప్రమాదం

**- ట్రాక్టర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించిన యువకుడు**

ప్రజా దివాస్



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కిష్టంపల్లి గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం డిండి మండలం దుబ్బ తండా కు చెందిన మహేష్ (14) యువకుడు ద్విచక్ర వాహనం పై కిష్టంపల్లి వైపు వస్తుండగా వెనుక నుంచి వస్తున్న ట్రాక్టర్ ఒక్కసారిగా బైకును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. బంధువుల రోధనలతో ఘటనాస్థలం అంతా ఒక్కసారిగా విషాద ఛాయలు నెలకొన్నాయి. చేతికి వచ్చిన కొడుకు కనిపించని అనంత లోకాలకు వెళ్లిపోయాడని యువకుడు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. సమాచారం అందుకున్న వంగూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# "గౌరవ వేతనం వద్దు - కనీస వేతనం కావాలి", "ఉద్యోగ భద్రత మా హక్కు" వేములవాడలో సమ్మె

**- న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.. వీఓఏల సమ్మెకు మద్దతుగా నిలిచిన సంకెపల్లి, తెట్టకుంట సర్పంచులు**
**- రూ. 20,000 కనీస వేతనం ఇవ్వాల్సిందే: రెడ్డవేణి పర్శరాము**

వేములవాడ/ప్రజాదివాస్ మే 23
ఉద్యోగ భద్రత కల్పించే వరకు పోరాటం ఆపొద్దు: వీఓఏల నిరసన దీక్షలో సర్పంచులు పర్శరాములు, సంజన మహేష్ తెలంగాణ ఐకేపీ, వీఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) సెర్ప్ ఆధ్వర్యంలో వేములవాడ మండల పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం కొనసాగింది. ఈ నిరసన కార్యక్రమానికి సంకెపల్లి గ్రామ సర్పంచ్ రెడ్డవేణి పర్శరాములు, తెట్టకుంట గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ విచ్చేసి తమ




పూర్తి మద్దతును, సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో మహిళా సంఘాల బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న వీఓఏల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 20,000 ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలనే వారి డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవని పేర్కొన్నారు. అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని, సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడంతో పాటు 58 జీఓను సవరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించేంత వరకు, వారి సమస్యలు తీరేంత వరకు తమ మద్దతు ఉంటుందని సర్పంచులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, పెద్ద సంఖ్యలో వీఓఏలు పాల్గొని "గౌరవ వేతనం వద్దు - కనీస వేతనం కావాలి", "ఉద్యోగ భద్రత మా హక్కు" అంటూ నినాదాలు చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు ఈ నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని జేఏసీ ప్రతినిధులు స్పష్టం చేశారు.

# అచ్చంపేట పట్టణంలో అకాల వర్షం. మార్కెట్ యాడ్ అంతా జలమయం

**వరద నీటిలో ముద్దాయిన ధాన్యం.ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**

ప్రజా దివాస్



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో శనివారం కురిసిన అకాల వర్షం కారణంగా మార్కెట్ యార్డ్ అంత జలమయమైపోయింది. నెలలపాటు ఎండనక వాననక కష్టపడి పండించిన పంట అమ్మకం కోసం మార్కెట్ కి తీసుకువస్తే ధాన్యం వర్షం నీటితో తడిసి ముద్దవుతూ వరద ప్రవాహంలో కొట్టుకుపోతుండడాన్ని చూసి రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యాన్ని చేతులతో కాపాడుకునేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా సరైన షెడ్లు లేక, నీటిపారుదల సదుపాయం లేకపోవడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అదేవిధంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# గూడూరులో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

ముస్తాబాద్/మే 23 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం లోని గూడూరు గ్రామానికి చెందిన పుల్లూరి అనిత కు 23000/- వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చేయించుకోలేని నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఆర్థిక అభివృద్ధికి అండగా నిలుస్తుందని గూడూరు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు చాకలి బాబు అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పుల్లూరి మధు,సీనియర్ నాయకులు చాకలి రాజశేఖర్, బత్తిని అనిల్, మహేష్, శంకరయ్య పాల్గొన్నారు



# తిప్పారపు సంపత్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

**- కవ్వంపల్లిని విమర్శించే నైతిక అర్హత సంపత్‌కు లేదు**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి టేకుల శ్రావణ్ తీవ్ర విమర్శలు**

ప్రజా దివాస్

కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న తిప్పారపు సంపత్‌పై పార్టీ అధిష్టానం వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకుని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి టేకుల శ్రావణ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తూ పార్టీ ప్రతిష్టను మసకబార్చే ప్రయత్నం చేస్తున్న వారిని ఉపేక్షించరాదని ఆయన పేర్కొన్నారు.సుమారు పదిమందితో ఒక ముఠాగా ఏర్పడి అక్రమ వసూళ్లకు పాల్పడిన నీకు ఎలాంటి మచ్చలేని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను విమర్శించే నైతిక అర్హత లేదని అన్నారు. విమర్శించే హక్కు కూడా లేదన్నారు.గతంలో వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ



నాయకులను లక్ష్యంగా చేసుకుని బ్లాక్‌మెయిల్ ఆరోపణలతో జైలుకు వెళ్లిన జీవితాన్ని మరిచిపోవద్దని గుర్తు చేశారు. అప్పట్లో ఇలాంటి వ్యవహారాల కారణంగానే పోలీసు అధికారులు ఆయనపై పీడీ యాక్ట్ నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ అదే పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించడం దురదృష్టకరమని టేకుల శ్రావణ్ మండిపడ్డారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజకీయాలు చేయడం కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తోందన్నారు.పార్టీ నాయకులపై నిరాధార ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం సరైన పద్ధతి కాదన్నారు. గతంలో బీఆర్ఎస్ నాయకుల అండదండలతో రాజకీయ నాయకులను, వ్యాపారవేత్తలను బెదిరించి బ్లాక్‌మెయిల్ చేసిన నీచ చరిత్ర సంపత్‌దేనని ఆరోపించారు.అలాంటి వ్యక్తి ఇప్పుడు కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజకీయాల్లో విలువలు, నైతికత ఉండాలని, వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీని ఉపయోగించుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడి పార్టీని బలోపేతం చేస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇలాంటి వారిపై అధిష్టానం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.పార్టీకి వ్యతిరేకంగా పని చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకూడదని, నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మూడు కోట్ల 66 లక్షల లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.

ప్రజా దివాస్



పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ డివిజన్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీలు, విలీన గ్రామాలలో 3 కోట్ల 66 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన పటాన్చెరు సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శర వేగంగా అభివృద్ధి చెందుతున్న బీరంగూడ, అమీన్పూర్ డివిజన్ల పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఆయన తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకుల ద్వారా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. హాజరైన మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజలు.

## హైదరాబాద్‌లోని రాడిసన్ బ్లూ హోటల్‌లో జీ తెలుగు న్యూస్ చానెల్ నిర్వహించిన హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2026 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్లకు అవార్డులు అందజేసిన మంత్రి దామోదర రాజనర్సింహ

ప్రజా దివాస్

అవార్డులు అందుకుంటున్న వైద్యులు, ఆస్పత్రి యాజమాన్యాలకు హృదయపూర్వక అభినందనలు. ప్రతి అవార్డు వెనుక ఎన్నో ప్రాణాలు కాపాడిన సేవ, అంకితభావం, త్యాగం ఉంది.మీరు మిగిలిన వారందరికీ స్ఫూర్తి దాయకం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వ హాస్పిటళ్లలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. ప్రైమరీ లెవల్ నుంచి టెర్షియరీ కేర్ వరకూ అన్ని స్థాయిల్లో హాస్పిటళ్లను బలోపేతం చేస్తున్నాం.మౌలిక సదుపాయాలు, మానవ వనరులు, మందులు, డయాగ్నస్టిక్ సేవలు, అధునాతన పరికరాలపై దృష్టి పెట్టాం.జీవనశైలి మార్పులతో మధుమేహం, బీపీ, గుండె, కిడ్నీ, క్యాన్సర్ వంటి నాన్-కమ్యూనికబుల్ వ్యాధులు పెరుగుతున్నాయి. వీటిని ఎదుర్కొనేందుకు నివారణ, చికిత్స, పునరావాసం కలిపిన సమగ్ర విధానంతో ముందుకెళ్తున్నాం.

రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో చీజణ క్లినిక్‌లు ఏర్పాటు చేసి లక్షలాది మందికి చికిత్స అందిస్తున్నాం.క్యాన్సర్‌ను నోటిఫైయబుల్ డిసీజ్‌గా ప్రకటించి క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రారంభించాం. డేటా ఆధారిత ప్రణాళికతో మెరుగైన చికిత్స అందించగలుగుతున్నాం.ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ములుగు, ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో కూడా కీమోథెరపీ సేవలు






అందుబాటులోకి తెచ్చాం.ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అభివృద్ధి చేస్తున్నాం.కిడ్నీ వ్యాధుల భారం పెరుగుతున్న నేపథ్యంలో డయాలసిస్ సేవలను భారీగా విస్తరించాం. ప్రస్తుతం 102 కేంద్రాల్లో 845 పడకలతో సేవలు అందుతున్నాయి.మరో 79 డయాలసిస్ కేంద్రాలు, 416 పడకలు, 155 కొత్త డయాలసిస్ యంత్రాలు ఏర్పాటు చేస్తున్నాం.ఆరోగ్యశ్రీ ద్వారా సుమారు 16,500 మంది ఉచిత డయాలసిస్ పొందుతున్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.220 కోట్లు ఖర్చు చేస్తోంది.గాంధీ, పెట్లబుర్జ్ ఆస్పత్రుల్లో ×ఎఫ్ కేంద్రాలు ఏర్పాటు చేసి విజయవంతమైన సేవలు అందిస్తున్నాం.46 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆరోగ్య స్క్రీనింగ్ నిర్వహిస్తున్నాం.జిల్లా స్థాయిలోనే 80% వైద్య అవసరాలు తీర్చేలా సెకండరీ హెల్త్‌కేర్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం.7 ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రులను బలమైన రిఫరల్ ఆస్పత్రులుగా తీర్చిదిద్దుతున్నాం.కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఆరోగ్య సేవలను రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తున్నాం.త్వరలో సనత్‌నగర్ ౨×మీా ప్రారంభం కానుంది.ప్రభుత్వ ఆస్పత్రులు కార్పొరేట్ ఆస్పత్రులకు సైతం బెంచ్‌మార్క్ సెట్ చేస్తున్నాయి. నిమ్స్‌లో 2000 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్లు దీనికి నిదర్శనం.గాంధీ ఆస్పత్రిలో ఆధునిక ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్ ప్రారంభించాం. ౨×మీాను ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అభివృద్ధి చేస్తున్నాం.ఇప్పటికే 13 వేలకుపైగా పోస్టులు భర్తీ చేశాం. మరో 5 వేల పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.హైదరాబాద్‌ను గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. మెడికల్ టూరిజం పాలసీ తీసుకువచ్చాం.డాక్టర్లు, హాస్పిటళ్లు లాభాపేక్షతో గాకుండా.. అందరికీ వైద్యం అందుబాటులో ఉండేలా పనిచేయాలి.

## బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొప్పుల ప్రసాద్ ను పరామర్శించిన : మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ వర్మ

ప్రజా దివాస్



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట గ్రామ వాస్తవ్యులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొప్పుల ప్రసాద్ కరీంనగర్ తన వ్యక్తిగత పనిమీద వెళ్ళి తిరుగు ప్రయాణంలో వస్తున్నా క్రమంలో కటికెనపెల్లి ప్రాంతములో వారంరోజుల క్రితం ఈదురు గాలులు విచడంతో ఒక్కసారిగా ఆపక్కనే ఉన్న సన్నపు వైరు గొంతు బాగంలో కొయ్యడం తో సుమారు 30 కుట్లు పడటం జరిగింది.ఆ భగవంతుని ధయతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పగా ఈ విషయం తెలిసిన వెంటనే వెల్గటూర్ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ బి ఆర్ ఎస్ పార్టీ అద్యక్షులు చల్లూరి రాంచందర్ గౌడ్ ,సినీయర్ నాయకులు జూపాక కుమార్, మూగల సత్యం,కొప్పుల సురేష్,యాగండ్ల మల్లేష్ మరియు మాల్యాల అంజి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యం

**- బోల్లికుంటలో రూ.60 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

ప్రజా దివాస్

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ డివిజన్ బోల్లికుంట గ్రామంలో రూ.60 లక్షల నిధులతో చేపడుతున్న కూడలి అభివృద్ధి పనులు, సిసి రోడ్లు మరియు మురుగు కాలువల నిర్మాణ పనులకు హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహాత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద జిడబ్లుఎంసి మాజీ మేయర్ మేయర్ గుండు సుధారాణి లతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పట్టణాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు.పార్టీలకు అతీతంగా



సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.


## కాంగ్రెస్ కండువా కప్పుకున్న అంచనూర్ ఉపసర్పంచ్



ప్రజా దివాస్

దోమకొండ మండలంలోని అంచనూర్ గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉప సర్పంచ్ కుందకూరి ప్రభాకర్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న అభివృద్ధి పనులను ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు తెలిపారు ఉపసర్పంచ్ తో పాటు టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పందిరి ప్రవీణ్ రెడ్డి ప్రశాంత్ గౌడ్లు కాంగ్రెస్ పార్టీ కండువాలు తప్పుకొని పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆశ పోయిన శ్రీనివాస్ తాటిపల్లి శ్రీకాంత్ పంచనూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నరేష్ పందిరి రాంరెడ్డి నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# పెద్ది నుంచి హెల్లల్లల్లో.. సాంగ్ ప్రోమో విడుదల




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' పై రోజురోజుకీ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ క్రీడా ప్రధాన కథా చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. రేపు భోపాల్‌లో భారీ స్థాయిలో సంగీత వేడుక జరగనున్న నేపథ్యంలో చిత్రబృందం అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లలో' అనే పాటకి సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. ఇందులో రామ్ చరణ్, శృతి హాసన్ స్టెప్పులకి ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇచ్చాయి. ఫుల్ సాంగ్ మార్చి 23న రానుంది. ఈ పాటకు ప్రముఖ గేయరచయిత అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ సంగీతాన్ని సమకూర్చారు. ఆయన సంగీతం అంటేనే ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి ఉంటుంది. అందులోనూ ఇది ప్రత్యేక గీతం కావడంతో ఈ పాటపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రేపు జరగనున్న సంగీత వేడుకలో ఈ పాటను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఈ పాటలో ఇంకో కథానాయిక కూడా కనిపించనున్నట్లు సామాజిక మాధ్యమాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఆమె ఎవరు అన్న విషయం మాత్రం చిత్రబృందం ఇంకా రహస్యంగానే ఉంచింది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. భారీ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రంలో శివరాజ్ కుమార్, జగపతి బాబు, బొమన్ ఇరానీ, దివ్యేందు శర్మ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ నిర్మిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రం ఇప్పుడు ప్రత్యేక గీతం వార్తతో మరింత చర్చనీయాంశంగా మారింది.

# ఎప్పుడూ అదే పక్షపాత ధోరణి




కథానాయకులు ప్రధాన పాత్రలు పోషించే చిత్రాలకు లభించే బడ్జెట్‌లు, మద్దతు లాంటివి నాయికా ప్రాధాన్య ప్రాజెక్టులకు దొరకవంటోంది బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషీ. ఇటీవలే కేన్స్ చిత్రోత్సవంలో పాల్గొన్నారీమె. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో చిత్రపరిశ్రమ గురించి మాట్లాడారు. "మనది చాలా వైవిధ్యమైన దేశం. మనదైన శైలిలో మహిళా ప్రాధాన్య కథలను రూపొందించడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. ఎలాంటి రీమేక్‌లు చేయకుండా.. ఒరిజినల్ కంటెంట్‌ను రూపొందించాలి. మన పురాణాలు, సంస్కృతులపై కూడా దృష్టిపెడతారని ఆశిస్తున్నా. హీరోలకు లభించే బడ్జెట్‌లు మాకు లభించవు. మహిళా చిత్రాలకు బాక్సాఫీస్ వద్ద ఒక నిర్దిష్ట సామర్థ్యం మాత్రమే ఉంటుందనే పక్షపాత ధోరణి ఇండస్ట్రీలో ఎప్పుడూ ఉంటుంది. ఈ రోజుల్లో కూడా అలా ఉంటుందా అంటే బహుశా దాని గురించి ఎవరూ అంతగా మాట్లాడకపోయి ఉండొచ్చు. అంతేకానీ, లేదని మాత్రం కాదు. ప్రస్తుతం నేను కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాను. ఇది నిరంతరం ఎదుర్కోవాల్సినదే. దానిని అధిగమించడానికి ఏకైక మార్గం ముందుకు సాగిపోతూ పని చేస్తూ ఉండడమే. నేను మాత్రమే కాదు నా తోటి నటీమణులు చాలా మంది.. తమ కెరీర్‌లో తమ కోసమే కాకుండా భవిష్యత్తులో తమ తర్వాత వచ్చే అనేక మంది కోసం వాస్తవ పరిస్థితిని మార్చడానికి నిరంతరం కృషి చేస్తూ ఆ పరిమితులను దాటుతున్నారనే భావిస్తున్నాన"ని అన్నారు. హ్యూమా ప్రస్తుతం యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'టాక్సిక్' చిత్రంలో నటిస్తోంది.

# కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఐశ్వర్యారాయ్



సందడిగా జరిగే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఐశ్వర్యారాయ్ ఎప్పుడూ హైలైట్‌గా నిలుస్తుంటారు. అయితే ఈసారి ఆమె ఈ వేడుకకు హాజరుకావడం లేదంటూ కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. వీటికి చెక్ పెడుతూ ఈ బ్యూటీ తన కుమార్తెతో కలిసి ఫ్రాన్స్‌కు బయల్దేరారు. దీంతో కేన్స్‌లో చివరిరోజు ఐశ్వర్య సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. ఒక ప్రముఖ బ్రాండ్ తరఫున ప్రతి ఏటా కేన్స్ రెడ్ కార్పెట్‌పై హొయలొలికించే ఐశ్వర్య ఈసారి ప్రచార చిత్రాల్లో కనిపించకపోవడంతో రూమర్స్ మొదలయ్యాయి. ఆమెకు బదులుగా ఈసారి బాలీవుడ్ నటి అలియా వెళ్లారంటూ కథనాలు వచ్చాయి.దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. తాజాగా ఆమె ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించడంతో వాళ్లు సంబరపడుతున్నారు. ఈసారి ఈ కేన్స్ క్వీన్ ఎలాంటి లుక్స్‌తో మెస్మరైజ్ చేయనున్నారో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటిసారి 2002లో కేన్స్‌కు వెళ్లిన ఐష్.. అప్పటినుంచి ప్రతి ఏడాది తన ప్రత్యేకమైన దుస్తులతో మెరుస్తూనే ఉన్నారు. గతేడాది కూడా భారతీయత ఉట్టిపడేలా చీరతో వచ్చిన ఆమె.. నుదుటిన సింధూరంతో అందరి దృష్టిని ఆకర్షించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు కేన్స్ వేదికగా తన లుక్‌తో మద్దతు ఇచ్చి సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారు.

# వినాయక చవితికి జైలర్-2 ?





'టైగర్ కా హుకుం'.. అంటూ ముత్తువేల్ పాండియన్‌గా మరోమారు బాక్సాఫీస్ బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు రజనీకాంత్. ఆయన 'జైలర్'లో ఇదే పాత్రతో అందర్నీ అలరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ విజయవంతమైన సినిమాకి కొనసాగింపుగా 'జైలర్ 2' సిద్ధమైంది. నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మించింది. మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్ తదితరులు ప్రత్యేక పాత్రలు పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాని వినాయక చవితి సందర్భంగా సెప్టెంబరు రెండో వారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. దీని కోసం రెండు తేదీల్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనికి తగ్గట్లే ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్ని వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రానికి అనిరుధ్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తిక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.




# ఓటిటిలోకి మోహన్ లాల్, మమ్ముట్టిల పేట్రియాట్

మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు అగ్ర కథానాయకులు మమ్ముట్టి, మోహన్‌లాల్ కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'పేట్రియాట్' ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో పొలిటికల్ అండ్ స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ క్రమంలోనే థియేటర్లలో విడుదలైన కొన్ని వారాలకే ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ జీ5 ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకోగా.. జూన్ 5 నుంచి ఈ సినిమాను డిజిటల్ ఎ÷-లాట్‌ఫారమ్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జీ5 వెల్లడించింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఈ చిత్రం ఒకేసారి స్ట్రీమింగ్ కానుంది. మమ్ముట్టి, మోహన్‌లాల్ చాలా కాలం తర్వాత స్క్రీన్ షేర్ చేసుకోవడం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవగా, ఇందులో ఫహాద్ ఫాజిల్ ప్రధాన విలన్ పాత్రలో నటించారు. నయనతార, కుంచాకో బోబన్, రేవతి వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. నేషనల్ సెక్యూరిటీ, ప్రభుత్వ నిఘా నెట్‌వర్క్ మరియు అంతర్జాతీయ కుట్రల చుట్టూ సాగే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను థియేటర్లలో మిస్ అయిన వారు జూన్ 5 నుండి జీ5లో వీక్షించవచ్చు.

# సూర్య కరుప్పు.. రికార్డు కలెక్షన్లు




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం కేవలం ఏడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల మార్క్‌ను దాటేసి మొత్తం రూ.207 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో ఇది సూర్య కెరీర్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాల్లో అత్యంత వేగంగా భారీ వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సూర్య కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాలు వచ్చినా, ఈ స్థాయిలో భారీ ఓపెనింగ్స్‌తో పాటు స్థిరమైన వసూళ్లు రావడం అభిమానులను మరింత ఆనందంలో ముంచెత్తుతోంది. ముఖ్యంగా తమిళనాడులో సినిమా అద్భుతమైన రన్ కొనసాగిస్తుండగా, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా మంచి స్పందన లభిస్తోంది. వీకెండ్ తర్వాత కూడా వసూళ్లు బలంగా కొనసాగడం సినిమాకు ఉన్న బలమైన మౌత్ టాక్‌ను సూచిస్తోంది. ఇప్పుడు ట్రేడ్ విశ్లేషకుల దృష్టి మొత్తం సినిమా తదుపరి లక్ష్యంపై పడింది. ప్రస్తుతం 'కరుప్పు' రూ.300 కోట్ల గ్రాస్ మార్క్ వైపు దూసుకెళ్తోందని వారు అంచనా వేస్తున్నారు. ఇదే స్పీడ్ కొనసాగితే సూర్య కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్‌లో కూడా మరో భారీ గ్రాసర్‌గా ఈ చిత్రం చరిత్ర సృష్టించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం అందించారు.